క్లుప్తంగా

అధికారులతో జెడ్పీ చైర్మన్ సమావేశం



అధికారులతో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు

మెరకముడిదాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారులతో జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాస రావు సోమవారం సమావేశమయ్యారు. రైతుల కోరిన మేరకు వారి భూములకు సంబంధించిన మ్యుటేషన్లు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ వై.వి.పద్మావతికి సూచించారు. మెరకరముడిదాం శివాలయం ఎదురుగా ఉన్న మంచినీటి కోనేరు చుట్టూ అభివృద్ధి పనులు చేసేందుకు అవసరమైన ఎస్టిమేట్లు తయారుచేయాలని పంచాయతీరాజ్ ఏఈ హరికృష్ణను ఆదేశించారు.ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనుల బిల్లులు చెల్లింపులపై ఇన్‌చార్జి ఏపీఓ నరేంద్రకుమార్‌ని ఆరా తీశారు.డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎస్.వి.రమణరాజు, నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల విశ్వేశ్వరరావు, కె.ఎస్.ఆర్.కె.ప్రసాద్, సత్తారు జగన్‌మోహన్‌రావు, పప్పల కృష్ణమూర్తి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

జాగ్రత్తలు పాటించండి



కొత్తవలస: ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి సీతామహాలక్ష్మి

కొత్తవలస: వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి సీతామహాలక్ష్మి తెలిపారు. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో సోమవారం ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. జ్వరపీడులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి, వారికి వైద్య సేవలందించి, జాగ్రత్తలు చెప్పారు. పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, దోమల నివారణ కోసం ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు. ఆహార పదార్థాలపై మూతలు పెట్టుకోవాలని, వేడి ఆహారాన్నే భుజించాలన్నారు. వార్డు మెంబర్ బోని కుమారి,వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రామవరంలో..

గంట్యాడ: డయేరియా, మలేరియా బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ వై.భవాని సూచించారు. స్టాప్ డయేరియా కార్యక్రమంలో భాగంగా రామవరంలో సోమవారం ఇంటింటికీ వెళ్లి ప్రజలకు జాగ్రత్తలు సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, సర్పంచ్ పీరుబండి పద్మావతి, పంచాయతీ కార్యదర్శి తవుడు పాల్గొన్నారు.

వృత్తివిద్య కోర్సు సర్టిఫికెట్ల అందజేత



మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న శారద కర్మాగార ప్రతినిధులు

కొత్తవలస: కంటకాపల్లి గ్రామ సమీపంలోని శారద మెటల్స్, ఎల్లోయిస్ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రంలో టైలరింగ్, బ్యుటీషియన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న 54మంది మహిళలకు ఆ కర్మాగారం డీజీఎం హెచ్‌ఆర్ హెచ్.సన్యాసిరావు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు మదినా అప్పలరాము సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. డీజీఎం సన్యాసిరావు మాట్లాడుతూ కర్మాగారం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృత్తివిద్య నైపుణ్యకేంద్రాన్ని మహిళలు సద్వినియోగించుకోవాలని సూచించారు. కర్మాగార ప్రతినిధులు గుల్లిపల్లి శంకరరావు,కె.సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం విత్తనాల పంపిణీ

లక్కవరపుకోట: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా పశుగ్రాసం పెంపకం, వినియోగించుకునే పద్ధతులపై ఎల్.కోట పశువైద్యాధికారి గాయత్రీదేవి మార్లాపల్లిలో పాడిరైతులకు సోమవారం అవగాహన కల్పించారు. అనంతరం రైతులకు 75 శాతం రాయితీపై పశుగ్రాసం విత్తనాలు అందజేశారు. అంతకుముందు పశువైద్యశిబిరం నిర్వహించారు. సర్పంచ్ గోగాడ సత్యం పాల్గొన్నారు.


జామి: పశుగ్రాస వారోత్సవాల్లో భాగంగా స్థానిక పశువైద్య కేంద్రంలో పాడిరైతులకు పశువైద్యాధికారి అప్పలనాయుడు సోమవారం పశుగ్రాసం విత్తనాలు పంపిణీ చేశారు. మండలానికి టన్ను విత్తనాలు వచ్చాయని చెప్పారు.

విద్యాసామగ్రి వితరణ

వేపాడ: నీలకంఠరాజపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్‌ఎం వెంకటరావు సుమారు రూ.14 వేల విలువచేసే అట్లాస్ మ్యాప్ బుక్స్, మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు రూ.4 వేల విలువచేసే డైరీలు సోమవారం అందజేశారు.అనంతరం ప్రభుత్వం సరఫరా చేసిన స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, స్థానికులువెంకటరమణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్

- ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైఎస్సార్‌సీపీ నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావు

దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను చీపురుపల్లి, శృంగవరపుకోట, గజపతినగరం నియోజకవర్గాల్లో వాడవాడలా సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలు, చిత్ర పటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు క్షీరాభిషేకాలు చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల కేకులు కట్ చేశారు. ఆస్పత్రుల్లో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. గరివిడి, గుర్ల, మెరకముడిదాంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట, కొత్తవలసలో నిర్వహించి న వేడుకల్లో ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తన సుపరిపాలనతో తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. పేదల సంక్షేమం కోసం నిరంత రం తపన పడి ఎన్నో పథకాలను రూపొందించి వారిని ఆదుకున్న మహనీయుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. రైతు రుణ మాఫీ, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, జల యజ్ఞం, 108 లాంటి అనేక పథకాలతో కోట్లాది మంది హృదయాల్లో నేటికీ చెరగని ముద్రవేశారన్నారు. ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ఎస్.కోటలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు, తదితరులు



కొత్తవలస: కొత్తవలసలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు, నాయకులు నాయుడు బాబు, తదితరులు



వేపాడ: వేపాడలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, మండల నాయకులు



జామి: జామిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ అరుణ,జెడ్పీటీసీ సరయు,నాయకులు రవికుమార్, తదితరులు



కొత్తవలస: వాగ్దేవి కళాశాలలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఎస్‌యూవి రాష్ట్ర కార్యదర్శి సన్యాసిపాత్రుడు, విద్యార్థులు



గుర్ల: గుర్లలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు



గంట్యాడ: కొరారుబిల్లి జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ నరసింహమూర్తి, జైహింద్ కుమార్, అప్పారావు



మెరకముడిదాం: మెరకముడిదాంలో వైఎస్సార్ విగ్రహానికి మండల నాయకులతో కలిసి పూలమాలలు వేస్తున్న జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు



బొండపల్లి: బొండపల్లిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ చలంనాయుడు, జెడ్పీటీసీ సూర్యప్రకాశరావు, తదితరులు



దత్తిరాజేరు: ఆర్.రామచంద్రాపురంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ సింహాద్రిఅప్పలనాయుడు, జెడ్పీటీసీ రాజేశ్వరి, కృష్ణమూర్తి



దత్తిరాజేరు: కె.కృష్ణాపురంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న పోరలి పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు



లక్కవరపుకోట: భీమాళిలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైస్ ఎంపీపీ శ్రీనురాజు,సర్పంచ్ కృష్ణ



లక్కవరపుకోట: చందులూరులో నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ కిశోర్, గ్రామస్తులు



గజపతినగరం: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మండల వైఎస్సార్‌సీపీ నాయకులు



కొత్తవలస: చీడివలసలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ వరహాలు, గ్రామస్తులు



గంట్యాడ: పెదవేమలిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీటీసీ భవాని, తదితరులు

స్టూడెంట్ కిట్ల పంపిణీ



విద్యార్థులకు స్టూడెంట్ కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ శిరీష, నాయకులు

చీపురుపల్లి: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష సోమవారం స్టూడెంట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు కోసం ప్రభుత్వం స్కూల్ బ్యాగు, షూస్, బెల్టు, పుస్తకాలు, ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా కానుక కిట్ల పేరుతో వీటిని అందించారని చెప్పారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారాయన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులకు గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా ట్యాబ్‌లు పంపిణీ చేసినట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ల్యాబ్‌లు కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, ఇప్పిలి గోవింద, కోరుకొండ దాలయ్య, గవిడి సురేష్, ముల్లు పైడిరాజు, కరణపు ఆది, మీసాల శీతారాం ,పాఠశాల హెచ్‌ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు



ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ డీఎస్పీ తాతారావు, ఏడీఏ గోవిందరావు

చీపురుపల్లి: వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ ఆదేశాల మేరకు విశాఖపట్నానికి చెందిన విజిలెన్స్,ఎన్‌ఫోర్స్‌మెంట్ డీఎస్పీ టి.తాతారావు, కైకలూరుకు చెందిన ఏడీఏ ఆర్. గోవిందరావు పట్టణంలోని గాంధీ బొమ్మ జంక్షన్‌లోని శ్రీసూరు నీలకంఠం ఎరువుల దుకాణంలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ పాస్ యంత్రంలో స్టాకు నిల్వల నమోదుకు, భౌతికంగా ఉన్న స్టాకు నిల్వలతో సరిచూశారు. జీఎస్టీతో పాటు ఫర్టిలైజర్ లైసెన్స్ ప్రకారం అనుమతి ఉన్న నిల్వ సరుకులను, కంపెనీలు నుంచి వచ్చిన సరుకులకు సంబంధించిన ఇన్‌వాయిస్‌లు తనిఖీ చేసి విక్రయించే ఎరువులకు రైతులకు ఇవ్వాల్సిన బిల్ పుస్తకాలను పరి శీలించారు. తనిఖీల్లో సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఎరువుల కొనుగోలు చేసిన రైతుల నుంచి తప్పనిసరిగా సంతకాలు తీసుకోవాలని సూచించారు. విజిలెన్స్ అధికారుల వెంట చీపురుపల్లి ఏఓ సీహెచ్.రఘునాథ్ ఉన్నారు.

రెండు రోజులు తాగునీరు బంద్

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి పట్టణంలోని పలు ప్రాంతాలకు మంగళవారం, బుధవారం తాగునీటి సరఫరాను నిలిపివేస్తున్నామని మేజర్ పంచాయతీ కార్యనిర్వహణాధికారి ఏ.శ్రీనివాసరావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గుజ్జింగివలస పంప్ హౌస్ నుంచి కొండపాలెం మేజర్ పంచాయతీకి తాగునీరు సరఫరా చేస్తున్న పైపులైన్‌కి గరివిడి రైల్వేట్రాక్ సమీపంలో రంధ్రం ఏర్పడిందని పేర్కొన్నారు.మరమ్మతులు చేపట్టనున్నందున గరివిడిలోని డీఎఫ్‌ఎస్ ఏరియా,ఈహెచ్ కాలనీ,టీచర్స్ కాలనీ,పాత సినిమాహాల్, మెయిన్‌రోడ్ ఏరియా ప్రాంతాలకు రెండురోజుల పాటు నీటి సరఫరా ఉండదని స్పష్టం చేశారు.

ఇసుక రీచ్ ప్రారంభం

కొత్తవలస: మండలంలోని అర్థన్నపాలెం గ్రామ సమీపంలోని మోడల్ స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఉచిత ఇసుక రీచ్‌ను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహసీల్దార్ టి.రమేష్, ఆర్‌ఐ సీహెచ్.రాజేష్, టీడీపీ నాయకులు కోళ్ల రామ్‌ప్రసాద్, కారుపోలు అప్పారావు, గొరపల్లి రాము, తదితరులు పాల్గొన్నారు.